కిడ్నీలు పాడైతున్నాయ్..

-ఏటా రెండు వేలకు పైగా కొత్త కేసులు
-ఆసుపత్రుల్లో వేలాది మందికి డయాలసిస్ చికిత్స
-రోగుల్లో 30-50ఏళ్లలోపు వారు 40శాతం మంది
-మారుతున్న జీవనశైలి, రక్తపోటు, మధుమేహం ప్రధాన కారణాలు

హైదరాబాద్, నవంబర్ 16,ప్రభాతవార్త: కిడ్నీ జబ్బులు ముదురుతున్నాయి. ఏటా 2 వేలకు పైగా కొత్త కేసులు నమోదవుతున్నాయి. మూత్రపిండాల వైఫల్యంతో బాధపడేవారి సంఖ్య ప్రతి సంవత్సరం 2 వేలకుపైగా కొత్త కేసులు నమోదు కావడం తీవ్రతకు అద్దంపడుతోంది. దీనికి ముఖ్య కారణం రక్తపోటు, మధుమేహం. నియంత్రణలో లేని ఈ రెండు దీర్ఘకాలిక జబ్బుల కారణంగా మూత్రపిండాలు దెబ్బతిని వాటి పనితీరు మందగిస్తుంది. జబ్బు ముదిరి బాగా క్షీణించేదాకా కూడా కొందరిలో బయటపడదు. చివరిదశలో బయటపడినా.. అప్పటికే పరిస్థితి చేయిదాటిపోయి ఉంటుందని, కొన్నిసార్లు జన్యుపరమైన కారణాలవల్ల కూడా మూత్రపిండాల వైఫల్యం సంభవిస్తుందని నెఫ్రాలజిస్టులు చెబుతున్నారు. ఈ సమస్యను మొదటి దశలోనే గుర్తిస్తే సమస్య ముదరకుండా కాపాడుకోవచ్చని వారు పేర్కొంటున్నారు. మూత్రపిండాలకు సంబంధించిన అనారోగ్య సమస్య తలెత్తితే కాళ్లు, చేతులు వాస్తాయని.. మూత్రంలో రక్తం రావడం, ప్రొటీన్ పోవడం వంటి సమస్యలు కూడా ఉంటాయని.. లక్షణాలు, పరీక్షల ద్వారా రోగ నిర్ధారణ చేసి, ముందే మందులిస్తారని వివరించారు. కిడ్నీ ఫెయిల్యూర్ సమస్యతో బాధపడుతున్నవారిలో 30-50 ఏళ్ల వయసువారు దాదాపు 40 శాతం ఉంటున్నట్లు నెఫ్రాలజిస్టులు చెబుతున్నారు. పనిచేసే వయసులో ఉన్న వారు కిడ్నీ జబ్బుల బారినపడటం వల్ల సమాజంలో ఉత్పాదకత దెబ్బతింటోందని, దాంతో వ్యవస్థలపై భారం పడుతోందని వైద్యనిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తులు వారే కావడంతో.. ఆయా కుటుంబాలు ఒక్కసారిగా అస్థవ్యస్తంగా మారుతున్నాయని తెలుపుతున్నారు.

ఏటా రూ.100 కోట్లు..

మూత్ర పిండాల వైఫల్య కేసుల్లో రక్తశుద్ధికి చాలా ప్రాధాన్యం ఉంది. అందుకే ప్రభుత్వం డయాలసిస్ కేంద్రాల సంఖ్యను పెంచుతూ వస్తోంది. ఏటా డయాలసిస్ కోసం రూ.100 కోట్లు ఖర్చు చేస్తోంది. 2014లో రాష్ట్రం ఏర్పడే నాటికి సర్కారీ రక్తశుద్ధి కేంద్రాలు కేవలం 3 మాత్రమే ఉండేవి. ఇప్పుడు ఆసంఖ్యను 85కి పెంచినా.. అవి కూడా చాలట్లేదు. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం మరో 18 డయాలసిస్ కేంద్రాలు, 7వాస్క్యులర్ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తుంది. ప్రతి నియోజకవర్గానికీ ఒక డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే ఆలోచన ఉంది. అలాగే ప్రస్తుతం 73 ప్రైవేటు ఆస్పత్రుల్లోనూ ఆరోగ్యశ్రీ కింద డయాలసిస్ సేవలందుతున్నాయి. రెండింటా కలిపి రోజూ 12 వేల మందికి రక్తశుద్ధి చేస్తున్నారు. అయినప్పటికీ కిడ్నీ ఫెయిల్యూర్ రోగులకు డయాలసిస్ పడకలు దొరకడం లేదు. ఉన్న రోగులు చనిపోతే తప్ప.. కొత్త రోగులకు బెడ్స్ దొరకని దుస్థితి కొన్నిచోట్ల నెలకొంది. కాగా.. కిడ్నీ ఫెయిల్యూర్ రోగులకు ప్రభుత్వం ఉచిత బస్‌పాస్, భోజన సదుపాయం, పెన్షన్ కూడా ఇస్తున్నారు.

కార్బైడ్ రహిత పండ్లనే విక్రయించాలి

-వ్యాపారులకు ఫుడ్‌సేఫ్టీ అధికారుల హెచ్చరిక
-మోజాంజాహి మార్కెట్‌లో ఆకస్మిక తనిఖీలు

పండ్ల మార్కెట్‌లో తనిఖీలు చేస్తున్న ఫుడ్‌సేఫ్టీ అధికారులు

హైదరాబాద్, మార్చి 12,ప్రభాతవార్త: కార్బైట్ రహిత పండ్లను విక్రయించాలని జిహెచ్ ఎంసి ఫుడ్‌సేఫ్టీ అధికారులు పండ్ల వ్యాపారులకు హెచ్చరించారు. రానున్న మామిడి పండ్ల సీజన్ ను దృష్టిలో ఉంచుకొని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారుల సూచనల మేరకు మొజాం జాహీ మార్కెట్ లో బుధవారం పండ్ల విక్రయదారులు పండ్ల పక్వానికి నిషేధిత కార్బైన్ ను ఉపయోగిస్తున్నారా అన్న అంశాన్ని పరిశీలించేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఇందులో జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు, డిజిగ్నేటెడ్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ వాహనం, ల్యాబ్ టెక్నీషియన్‌లు, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్, పోలీసు టాస్క్ ఫోర్స్ బృందం పాల్గొన్నారు. ముఖ్యంగా ఎం.జె మార్కెట్ లోని బాలాజీ ఫ్రూట్ మర్చెంట్, కాశ్మీర్ ఫ్రూట్ హౌస్, ఎన్.ఎస్.బి ఫ్రూట్ హౌస్, మదీనా ఫ్రూట్ హౌస్, క్రిస్పీ ఫ్రూట్ హౌస్ లను తనిఖీ చేశారు. తనిఖీల అనంతరం మోజాం జాహీ మార్కెట్ లోని పండ్ల వ్యాపారులకు కార్బైడ్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, పండ్ల పక్వానికి తెలంగాణ ఆహార భద్రత కమిషనర్ సూచనలను పాటించాలని, అదేవిధంగా అనుమతించిన పదార్థాలను మాత్రమే పండ్ల పక్వానికి వినియోగించాలని అవగాహన కల్పించారు.

బొల్లారం రైల్వే స్టేషన్‌లో మాక్ డ్రిల్

-ఎన్‌డిఆర్‌ఎఫ్, ఆర్‌పిఎఫ్, వైద్య బృందాలు సంయుక్త కార్యచరణ -పాకిస్తాన్‌లో రైలు అపహరణ నేపథ్యంలో ముందస్తు చర్యలా?

పట్టాలుపై ఆర్‌పిఎఫ్ డ్రిల్

స్టేషన్‌లో ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది

అల్వాల్, మార్చి 12 ప్రభాతవార్త: పాకిస్తాన్‌లో రైలు అపహరణకు గురైన నేపథ్యంలో భారతీయ రైల్వేల అప్రమత్తత అనలా లేక ముందస్తుగా నిర్ణయించుకున్న దాని ప్రకారం జరిగిన మాక్ డ్రిల్ అనలా అనేది పక్కన పెడితే బొల్లారం రైల్వే స్టేషన్‌లో బుధవారం వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది హడావిడి చర్చాంశనీయంగా మారింది. ప్రతి ఏడాది జరిగే మాక్ డ్రిల్ మాత్రమే అని రైల్వే శాఖ చెబుతున్నా ప్రభుత్వ యంత్రాంగాల అప్రమత్తతను పరిశీలించడమే ప్రధాన అంశం అనేది స్పష్టం. పాక్ రైల్వే ఘటన నేర్పిన పాఠాలను భారతీయ రైల్వేలు తీసుకుని ప్రయాణికుల భద్రత విషయంలో ముందస్తు చర్యలకు తీసుకున్నా అది మంచి పరిణామమనే చెప్పాలి. బొల్లారం రైల్వే స్టేషన్‌లో మాత్రం ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రయాణికులను ఎలా రక్షించాలనే అంశంపై ప్రధానంగా డ్రిల్ జరిగింది. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఆర్‌పిఎఫ్, వైద్య బృందాలు డ్రిల్‌లో పాల్గొన్నాయి. రైల్వే స్టేషన్‌లో మొత్తం మూడు ట్రాక్‌లు ఉండగా మద్యలో ఉన్న ట్రాక్‌లో డమ్మీ బోగీని నిలిపి ఆయా విభాగాలు సిబ్బంది తమ పని తీరును పరిశీలించుకున్నాయి. ప్రమాదం జరిగిన సందర్భంలో బోగీలో చిక్కుకున్న ప్రయాణికులను సురక్షితంగా బయటకి తీసుకుని రావడంపై ప్రధానంగా దృష్టి సారించారు. నిచ్చెనలు, తాడులు, గ్యాస్ కట్టర్‌లను ఉపయోగించి ప్రాక్టీస్ చేశారు. బోగీలులో ఉన్న ప్రయాణికులను సహాయక సిబ్బంది బయటకి తీసుకుని వచ్చి అక్కడి నుంచి వైద్య శిభారానికి తీసుకుని వెళ్ళడం జరిగింది. ప్రాథమిక చికిత్స అనంతరం అంబులెన్స్‌లు ద్వారా ప్రధాన ఆసుపత్రి తరలించడం డ్రిల్‌లో ప్రధాన అంశంగా చెప్పవచ్చు. పాక్ రైలు హైజాక్ అయిన నేపథ్యంలో ముందస్తు చర్యలు ఏమీ కాదని ప్రతి ఏడాది జరిగే డ్రిల్ మాత్రమే అని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా మాక్ డ్రిల్ సందర్భంగా రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఉన్న ప్రయాణికులు ఈ తతంగాన్ని మొత్తం ఎంతో ఆసక్తిగా గమనించారు. పాక్ ఘటన మారి మదిలో ఉండడంతో సిబ్బంది చేస్తున్న డ్రిల్ పట్ల వారిలో ఉత్సుకత కనిపించింది. ఏది ఏమైనా భారతీయ రైల్వేలు ప్రయాణికుల భద్రతకు సంబంధించి చేపడుతున్న చర్యలు అభినందనీయం.

దక్షిణాదికి ప్రత్యేక బడ్జెట్ పెట్టాలి

-విముక్త చిరుతల కక్షి పార్టీ రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

సమావేశంలో ప్రసంగిస్తున్న విముక్త చిరుతల కక్షి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్

చిక్కడపల్లి, మార్చి 12 ప్రభాతవార్త: పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాదికి తీరని అన్యాయం జరుగుతుంది అని విముక్త చిరుతల కక్షి (విసికె) జాతీయ నాయకులు, రెండు తెలుగు రాష్ట్రాల ఇంఛార్జీ బాలాసింగం అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విముక్త చిరుతల కక్షి (విసికె) రౌండ్ టేబుల్ సమావేశం విసికె రాష్ట్ర అధ్యక్షుడు డా.జిలుకర శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. బాలసింగం మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ హిందీ, హిందూ, హిందూస్థాన్ అనే నినాదాన్ని అమలు చేస్తోందని ఆయన విమర్శించారు. జనాభా నియంత్రణ వల్ల దక్షిణాదికి పార్లమెంటు స్థానాల పెంపు వల్ల తీరని నష్టం జరుగుతుందన్నారు. దక్షిణాదికి ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రొ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాదును దేశ రెండో రాజధాని చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తర ప్రదేశ్ ను నాలుగు రాష్ట్రాలుగా విభజించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర నాయకులు నరసింహారావు మాట్లాడుతూ 1971 జనాభా ప్రకారమే యధాస్థితిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ బాలబోయిన సుదర్శన్, ప్రొ. ప్రభంజన్ యాదవ్, గద్దర్ ఫౌండేషన్ సెక్రెటరీ సూర్యం మాట్లాడుతూ గద్దర్ దక్షిణాదికి ఉత్తరాదికి మధ్య సాంస్కృతిక తేడాలు వున్నాయని అనేక సభలలో చెప్పాడని గుర్తు చేశాడు. విసికె రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరిపెల్లి ఆనంద్, రాష్ట్ర కార్యదర్శులు నల్లా రమేశ్, కొయ్యడ కిరణ్, మంచింటి అంజయ్య, రాజేశ్వర్, రాజు, కోశాధికారి దానబోయిన రవి, అధికార ప్రతినిధి తెలంగాణ శ్యాం, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రవీందర్, రైల్వే ఎంప్లాయిస్ నాయకులు జె. రాము తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా కంటోన్మెంట్ బోర్డు సమావేశం

కంటోన్మెంట్ బోర్డు మెంబర్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న బానుక నర్మద మల్లికార్జున్,ఎంపీ ఈటెల, ఎమ్మెల్యే శ్రీగణేష్, బ్రిగేడియర్, సిఈఓ మధుకర్ నాయక్ తదితరులు

కంటోన్మెంట్,మార్చి 12 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సమావేశం ఎజెండాలో పేర్కొన్న పలు అంశాలపై చర్చించి తీర్మాణించారు. కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి అధ్యక్షుడు బ్రిగేడియర్ నంజూన్‌దీశ్వర్ అధ్యక్షతన జరిగిన బోర్డు సమావేశంలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్,కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లిఖార్జున్, బోర్డు సిఈఓ డి.మధుకర్ నాయక్‌ల సమక్షంలో పలు ఎజెండాలపై చర్చించి ఆమోదించారు. కంటోన్మెంట్ బోర్డు స్థలంలో గత కొన్ని సంవత్సరాల నుంచి కొనసాగుతున్న నేతాజీ స్కూల్‌ను ఇటీవల తొలగించారు. నిరుపయోగకరంగా ఉన్న ఆ స్థలంలో కమ్యూనిటీ హాల్‌ను, టాయిలెట్స్‌ను నిర్మించాలని ప్రతిపాదించగా ఎంపీ ఈటెల రాజేందర్ ఆస్థలంపై మరో ఽసారి విజిట్ చేసి ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుందామని పెండింగ్ పెట్టారు. బోయిన్‌పల్లి మార్కెట్‌లో మంచినీటి సఫరా చేసేందుకు బోర్డు నిర్ణయించింది. బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న పవర్‌బోర్‌వెల్స్‌కు ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేయాలని ఈ అంశంపై విద్యుత్ ఉన్నతాధికారులకు ఉత్తర్వులు జారీ చేసినట్లు సిఈఓ తెలిపారు. పవర్‌బోర్‌వెల్స్‌కు విద్యుత్ బిల్లులు బోర్డు చెల్లించడంలో సాధ్యం కాదన్నారు. అందు వల్ల ఈ బాధ్యత రాష్ట్రప్రభుత్వం భరించే విధంగా చర్యలు తీఽసుకోవాలని విద్యుత్ ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చామన్నారు. 108 బజార్, చిన్నకమేళా, సెంట్రల్ బ్యాటరీ ప్రాంతాల్లో రోడ్లు,మంచినీరు, బోర్‌వెల్స్‌ను ఏర్పాటు చే యాలని, అదే విధంగా మరుగుదొడ్లు, టాయి లెట్స్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ బ్రిగేడయర్ దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే నిధుల నుంచి పనులు పూర్తి చేస్తానన దం సరైంది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములలో పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కెటాయించడానికి నిబంధనలు ఒప్పుకోవన్నారు. బోర్డుకు కేంద్ర ప్రభుత్వం నుంచి 900 కోట్ల రూపాయలు సర్వీస్ ఛార్జీల కింద రావాల్సి ఉందన్నారు. అదే విధంగా బిల్డింగ్ అనుమతుల పై, అనుమతులు తీసుకోకుండా నిర్మించిన భవనాలు డెమాలిసింగ్ చేయుటకు ప్రతిపాధనలు సిద్ధం చేసినట్లు బోర్డు ఆమోదించింది.

బోర్డు మెంబర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నర్మధ

కంటోన్మెంట్ బోర్డు నూతన నామినేటెడ్ మెంబర్‌గా బానుక నర్మధ మల్లిఖార్జున్ బుధవారం జరిగిన పాలక మండలి సమావేశంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నర్మధ మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సిఈఓ పల్లవి విజయ వన్నీ, కన్సల్‌టెండ్ విజయ్ కుమార్ బాలన్ నాయర్, సూపరిండెంట్‌లు ఎం.దేవేందర్, రాజుకుమార్, హని, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ కిరాణా వస్తువుల కేంద్రంపై దాడులు

-వివిధ నకిలీ బ్రాండ్లు స్వాధీనం

హైదరాబాద్ మార్చి12,ప్రభాతవార్త : గట్టు చప్పుడు కాకుండా నకిలీ కిరాణ వస్తువులు తయారి చేసి మూడు పువ్వులు ఆరు కాయలు అన్నా చందంగా వ్యాపారాన్ని సాగిస్తున్న నకిలీ కిరాణా వస్తువుల తయారీ కేంద్రంపై ఎస్‌వోటి పోలీసులు రాత్రి దాడులు నిర్వహించి నలుగురు నిందితులను అరెస్టు చేశారు.రాజేంద్రనగర్ సర్కిల్ లోని కాటేదాన్ మధుబన్ కాలనీలో నకిలీ కిరాణా వస్తువులు తయారు చేసి అమ్ముతున్నట్లు పక్కా సమచారం రావడంతో పోలీసులు దాడులు నిర్వహించినట్లు తెలిపారు.దాడుల్లో నిందితులు ఘనోబా,ఖుషి, రీత, మనీషాలను అదుపులోకి తీసుకోగా మరో నిందితుడు వీరేంద్ర గెహ్లోట్ పరారీలో ఉన్నాడని పేర్కొన్నారు.వీరి నుంచి నకిలీ బ్రాండ్ల పేరుతో విక్రయిస్తున్న బ్రూక్ బ్రాండ్ రెడ్ లేబుల్ టీ పౌడర్,తాజ్‌మహల్ టీ పౌడర్, వీల్ సర్ఫ్,ప్యారెట్ కొబ్బరినూనె,కంఫర్ట్ కండిషనర్,క్లినిక్ ప్లస్ హెయిర్ షాంపు,కార్న్ పౌడర్,బాడీ లోషన్ లాంటి 20 రకాల నకిలీ కిరణా వస్తువలను స్వాధీనం చేసుకున్నారు.వీటి విలువ రూ.8లక్షలు ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు.

పాత నేరస్తుడు శంకర్ నాయక్ అరెస్టు

-11 తులాల భంగారు ఆభరణాలు స్వాధీనం
-ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లో 70 కేసుల్లో నిందితుడు

వివరాలు వెల్లడిస్తున్న ఈస్ట్‌జోన్ డీసీపీ డా. బాలస్వామి, అడిషనల్ డీసీపి నర్సయ్య,ఇన్స్‌పెక్టర్ రాజేంద్రనాయక్

తార్నాక, మార్చి 12 ప్రభాతవార్త: పలు పోలీస్టేషన్ల పరిధిలల్లో చోరీలు చేసి తప్పించుకొని తిరుగుతున్న పాత నేరస్థుడైన రత్‌లావత్ శంకర్ నాయక్‌ను ఉస్మానియా యూనివర్శిటి పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ. 9 లక్షల విలువజేసే బంగారు ఆభరణాలను స్వాదీనం చేసుకున్నారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సీటీ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుడి వివరాలను ఈస్ట్‌జోన్ డీసీపి డా. బి.బాలస్వామి,ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపి నర్సయ్య, ఇన్స్‌పెక్టర్ ఎన్.రాజేంద్రనాయక్ వెల్లడించారు. నాగర్‌కర్నూల్ జిల్లా నాగర్లబండ తండా, తూంకుంటకు చెందిన రత్‌లావత్ శంకర్ నాయక్(32), భిఫార్మసీ చేసి తాను చేసే ఉద్యోగంతో వచ్చే జీతం సరిపోక చోరీల బాటపట్టాడు. చెడు వ్యసనాలకు అలవాటు పడ్డాడు. తాళాలు వేసి ఉన్నఇండ్లను టార్గెట్ చేసుకొని రాత్రి సమయాల్లో తాళాలు పగులగొట్టి చోరి చేసి వచ్చిన డబ్బుతో జల్సాలకు ఖర్చు చేస్తుంటాడు. ఈ క్రమంలో ఈ నెల 2న హబ్సిగూడ స్ట్రీట్ నెం. 8లో తాళాలు వేసి ఉన్న ఇంటిని టార్గెట్ చేసి ఇనుపరాడ్‌తో తాళాలు పగులగొట్టి ఇంట్లో ఉన్న విలువైన బంగారు వస్తువులను చోరి చేసి పారిపోయాడు. దీంతో బాదితుడి ఫిర్యాదుతో ఒ.యూ పోలీసులు కేసు నమోదు చసుకొని దర్యాప్తు మొదలుపెట్టారు. ఈక్రమంలో ఎల్‌బినగర్‌లో బుధవారం నిందితుడు శంకర్ నాయక్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 11 తులాల బంగారం వస్తువులను స్వాదీనం చేసుకున్నారు. కాగా ఇతను తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో 70 కేసుల్లో నిందితుడుగా ఉన్నాడు. మియాపూర్, పటాన్‌చెరువు, ఒ.యూ పోలీస్ స్టేషన్ పరిధిలల్లో ఇటీవల చోరీలు చేశాడు. శంకర్ నాయక్‌తో పాటు మరో నేరస్తుడైన రేగుంట రాజశేఖర్ (29)ను కూడా అరెస్టు చేశారు. ఏసీపి జగన్‌పర్యవేక్షణలో ఇన్స్‌పెక్టర్ రాజేంద్రనాయక్, క్రైం ఎస్సై యాసిన్ షరిఫ్, ఏఎసై ఈశ్వర్ క్రైం బృందం ఈ కేసును చేదించారు. వీరిని డీసీపీ బాలస్వామి అభినందించారు.

జూపార్కులో మూషిక జింకల ఎన్‌క్లోజర్ ప్రారంభం

ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్‌వేటర్ ఆఫ్ ఫారెస్ట్ తెలంగాణ ఆర్.ఎం.డోబ్రియాల్ జూపార్కులో మూషిక జింకల ఎన్‌క్లోజర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

చార్మినార్,మార్చి 12 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కును బుధవారం ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్‌వేటర్ ఆఫ్ ఫారెస్ట్ తెలంగాణ ఆర్.ఎం.డోబ్రియాల్ సందర్శించారు.జూ పార్కులో మరమ్మతులు చేసిన మూషిక జింకల ఎన్‌క్లోజర్‌ను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జూ పార్కు క్యూరేటర్ జె.వసంత,డిప్యూటీ డైరెక్టర్ వెటర్నరీ ఎంఎ హకీం,డిప్యూటీ క్యూరేటర్ ఎం.బర్నోబా,అసిస్టెంట్ డైరెక్టర్ వెటర్నరీ డాక్టర్ ఎం.సుభాష్,అసిస్టెంట్ క్యూరేటర్లు విష్ణువర్ధన్,అమృతమ్మ,డిప్యూటీ రేంజ్ అధికారి దేవేందర్,పిఆర్ఓ మహ్మద్ హనీఫ్‌లు పాల్గొన్నారు.

దేశ జనగణనలో కులగణన చేపట్టాలి

హైదరాబాద్ మార్చి12,ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా త్వరలో చేపట్టబోయే జనాభా లెక్కల్లో కులాలవారిగా ఓబీసీల లెక్కలు సేకరించాలని ఓబీసీ డెమోక్రటిక్ జేఏసీ నేషనల్ కన్వీనర్ కోల జనార్ధన్ డిమాండ్ చేశారు. ఓబీసీ డెమోక్రటిక్ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన కాచిగూడలోని అభినందన్ గ్రాండ్లో సామాజిక న్యాయం రాజ్యాధికారంలో ఓబీసీల పాత్రఖి అనే అశపై అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణతో కలిసి ఆయన మాట్లాడుతూ అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, రాజ్యసభ సభ్యులు, కుల సంఘాలు, విద్యార్థి, యువజన, మహిళా, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జనాభాలో బీసీల దామాషా ప్రకారం కులాలవారిగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించలేదని, జనాభా ప్రకారం బడ్జెట్ కేటాయించలేదని ఆరోపించారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని, పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నేతలు పగడాల సుధాకర్, తంగెళ్లముడి నందగోపాల్, ఉదయ్కుమార్ నేత, మట్ట జయంతి, నీలం వెంకటేష్, రాజు నేత తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కార్మికుడి మృతి

పేట్ బషీరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త

నిర్మాణం జరుగుతున్న భవనం పై నుంచి ఓ కార్మికుడు ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొంపల్లిలో అమృత ప్రాజెక్ట్‌లో భవన రజాక్ (40) మేస్త్రీగా పని చేస్తు, అదే సైట్‌లో ఉంటున్నాడు. కాగా మంగళవారం ఉదయం 9 గంటలకు సైటులో రెండవ అంతస్తుపై పని చేస్తుండగా ప్రమాదవశాత్తు క్రిందపడిపోగా అతడికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే కొంపల్లిలోని ఆర్కే హాస్పిటల్‌కు చికిత్స నిమ్తితం తరలించారు. చికిత్స పొందుతూ అదేరోజు 13:20గంటలకు మరణించినట్లు డ్యూటీ డాక్టర్ తెలిపారు. యాజమాన్యం నిర్లక్యం వలనే తన భర్త చనిపోయాడని మృతుడి భార్య ఫిర్యాదు చేయగా, పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతిభచూపిన అభ్యర్థులకు సన్మానం

గ్రూప్స్ అభ్యర్థులను సత్కరిస్తున్న బాలలత తదితరులు

చిక్కడపల్లి, మార్చి 12 ప్రభాతవార్త: క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే తప్పకుండా పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తానని ప్రముఖ విద్యావేత్త, సిఎస్‌బి ఐఏఎస్ అకాడమి డైరెక్టర్ బాలలత అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్స్ 1 మెయిన్స్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన అభ్యర్థులను బుధవారం సాయంత్రం గాంధీనగర్ లోని సంస్థ కార్యాలయంలో బాలలత సన్మానించి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సంస్థ నుండి భారీ సంఖ్యలో అభ్యర్థులకు ఉత్తమ మార్కులు రావడం చాలా సంతోషంగా వుండన్నారు. వీరంతా ఉద్యోగాలు సాధించి ప్రజలకు ఎరుగైన సేవలు అందించే విదంగా ముందుకు సాగాలని ఆమె కోరారు. వీరితో పాటు ఆకాడమీ డైరెక్టర్ ఎం. ఉమేష్ రెడ్డి, గ్రూప్స్ ఇంచార్జ్ ఆర్.నాగరాజు పాల్గొన్నారు.

సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

అపవిత్రమైన చేనేత మగ్గానికి పాలాభిషేకం నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 12 ప్రభాతవార్త: చేనేత మగ్గాన్ని అవమానపరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బుధవారం అపవిత్రమైన చేనేత మగ్గానికి పాలాభిషేకముతో శుద్ధి చేసే కార్యక్రమం బుధవారం జరిగింది. చేనేత వర్గాల చైతన్య వేదిక ఇచ్చిన పిలుపుమేరకు దేశ, రాష్ట్రస్థాయిలో జరుగుతున్న ఆత్మగౌరవ పోరాటానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాసు అన్నారు. వెంటనే సిఎం రేవంతెరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పేవరకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతాయని చిక్కా దేవదాసు హెచ్చరించారు.

ఉద్యమకారులు సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించండి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి ఉద్యమకారులు వినతి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తున్న ఉద్యమకారులు

అల్వాల్, మార్చి 12 ప్రభాతవార్త: తెలంగాణా ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే అంశానికి సంబంధించి అసెంబ్లీలో ప్రస్తావించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి మల్కాజిగిరి ఉద్యమకారుల ఫోరం వినతి పత్రం అందించింది. బుధవారం ఎమ్మెల్యేను ఫోరం అధ్యక్షుడు పుట్నాల కృష్ణ నేతృత్వంలో ప్రతినిధులు క్యాంప్ కార్యాలయం కలిసారు. ఎన్నికలు సందర్భంగా కాంగ్రెస్ పెద్దలు ఇచ్చిన హామీలకు సంబంధించిన అంశాలను ఎమ్మెల్యేకు వివరించారు. అసెంబ్లీలో తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్ళాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు డోలి రమేష్, మురుగేష్, పరమేష్, సుధీర్, వెంకన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరి బస్తీ సమస్యలు పరిష్కరిస్తా : కార్పొరేటర్

బస్తీ వాసులుతో కార్పొరేటర్

అల్వాల్, మార్చి 12 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను సాధ్యమైనంత త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రయత్నించడం జరుగుతుందని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఓల్డ్‌అల్వాల్ కుమ్మరబస్తీలో కార్పొరేటర్ పర్యటించారు. అంతర్గత రోడ్లు, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని బస్తీ వాసులు కార్పొరేటర్‌ను కోరారు. సమస్యలు అన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి గౌడ్, సాజిద్ జలమండలి శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గాయత్రినగర్ సంక్షేమ సంఘం కమిటి ఏకగ్రీవ ఎన్నిక

గాయత్రి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కృష్ణారావును, కమిటి సభ్యులను అభినందిస్తున్న కాలనీ వాసులు.

యూసుఫ్‌గూడ, మార్చి 12, ప్రభాతవార్త

ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే కాలనీ ఎన్నికల్లో భాగంగా అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ సంక్షేమ సంఘం ఎన్నికల నామినేషన్‌లు నిర్వహించగా వి.కృష్ణారావు అధ్యక్షుని పోటీలో నామినేషన్ దాఖలు చేశారు. అతనితో పాటు పానెల్ సభ్యులు ఉన్నారు. నామినేషన్ సమయం ముగిసే వరకు ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా అభ్యర్థిని ఎన్నికల అధికారులు కె.సూరిబాబు, టివియస్ రాజు, ఆకుతోట విటలయ్యలు, వి.కృష్ణారావు పానెల్‌ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులు వి.కృష్ణారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో కాలనీ వాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో గాయత్రి నగర్‌ను మరింత అభివృద్ధి పరిచేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారుల, కాలనీ వాసుల సహకారంతో ముందుకు వెళతామని పేర్కొన్నారు. అనంతరం ర్యాలీగా కాలనీలో ఇంటింటికి వెళ్ళి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

వర్గీకరణలో మాదిగల వాటా న్యాయమైనదే

-ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకుల తీర్మానం

హైదరాబాద్, మార్చి 12,ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణలో మాదిగల వాటా న్యాయమైందేనని పలువురు ఎంఆర్‌పిఎస్ ఉద్యమ నాయకులు పేర్కొన్నారు. దీనికి మాజీ మంత్రి ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో దేవని సతీష్ మాదిగ అధ్యక్షతన మొదటి ఎంఆర్‌పిఎస్ ఉద్యమ నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దీనికి మాజీ మంత్రి ఏ.చంద్రశేఖర్,ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి లతోపాటు తెలంగాణ, ఏపీకి చెందిన ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఎస్సీ రిజర్వేషన్ ను ఉప వర్గీకరణ చేస్తూ చట్టం తెస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కాంగ్రెస్ పార్టీకి మాదిగలు అండగా ఉంటామని తీర్మానించారు.అయితే గతేడాది ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన నేపథ్యంలో సిఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నది అని చెబుతూ... అవకాశం ఉంటే గతం లో ప్రకటించిన గ్రూప్ 1,గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4 మరియు ఇతరాత్ర ఉద్యోగాలలో కూడ ఆర్డినెన్స్ తెచ్చి వాటిలో కూడ వర్గీకరణ ను అమలు చేస్తానని ప్రకటించాం ని ప్రస్తుతం గ్రూప్స్‌ద్యోగ ఫలితాలు ప్రకటిస్తున్న నేపథ్యంలో ఉద్యోగ నియామకాలలో వర్గీకరణ అమలు చేయాలన్నారు. సిఎం అసెంబ్లీ లో ప్రకటన కట్టుబడి లేదని, మాల రాజకీయ నాయకులకు తలొగ్గాడని కొంత మంది బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మాదిగ నిరుద్యోగ యువకులను రెచ్చగొట్టి ఆత్మహత్యలకు పురిగొలిపి సిఎం, ను కాంగ్రెస్ ప్రభుత్వం ను బదనాం చేయాలని చూస్తున్నారన్నారు. కావున సిఎం రేవంత్ రెడ్డి ప్రస్తుత గ్రూప్స్‌ల్లో ఉద్యోగ నియామకాలలో వర్గీకరణ అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలని తీర్మానించింది. ఈకార్యక్రమంలో నాయకులు కృపాకర్ మాదిగ, మేరీ మాదిగ, చిట్టిబాబు మాదిగ, ప్రకాశ్ మాదిగ, పాలడుగు శ్రీనివాస్‌మాదిగ, జయరాజ్, శంకర్, విజయ్, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో అభివాదం చేస్తున్న దేవని సతీష్ మాదిగ, మాజీ మంత్రి చంద్రశేఖర్ తదితరులు

ప్రతిభావంత కవి ఎంకె.రాము

-హైకోర్ట్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్

చిక్కడపల్లి, మార్చి 12 ప్రభాతవార్త: ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రతిభావంత కవి ఎంకె.రాము అని హైకోర్ట్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్ అన్నారు. బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ప్రముఖ కవి రసమయి సంస్థ అధినేత డాక్టర్ ఎం.కె.రాము జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 'లలిత సంగీతానికి పట్టాభిషేకం' కార్యక్రమాన్ని కార్యక్రమ నిర్వాహకుడు జె నరసింహారావు ఆధ్వర్యంలో జరిగింది. ఆదాయ పన్నుల శాఖ విశ్రాంత ప్రధాన కమిషనర్ నరసింహప్ప అధ్యక్షతన జరిగిన ఈ ముఖ్య అతిథిగా హైకోర్ట్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్ పాల్గొనగా కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి మాట్లాడుతూ రాము సినీ గీతాలు నృత్య నాటికలు రాసి ప్రజల హృదయలను కదిలించారన్నారు. నేటి నిజం పత్రిక సంపాదకుడు బైస దేవదాసు, లలిత సంగీత స్వర కర్త పివి. సాయిబాబా తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'లలితసంగీతానికి పట్టాభిషేకం' పేరుతో లిటిల్ మ్యూజిక్ అకాడెమీ విద్యార్థులు రామాచారి నిర్వహణలో డాక్టర్ రాము రచించిన గీతాలు ఆలపించారు. డాక్టర్ రాము ఐదు దశాబ్దాలు పైగా రసమయి సంస్థ ద్వారా ఎన్నో సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారని, నాడు ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు రసమయి నిర్వహించే కార్యక్రమాలకు 25 సార్లు పాల్గొనటం మరే సంస్థకు దక్కని గౌరవమని వక్తలు పేర్కొన్నారు. రసమయి వేదిక పై సహితీ సంగీత మహా మహులు కరుణశ్రీ, కొసరాజు, వేటూరి, కొండవీటి, వెంకటకవి, సాలూరి రాజేశ్వరరావు వంటి వారు ఎన్‌టీఆర్ నుంచి సత్కారాలు అందుకున్నారన్నారు. డాక్టర్ సి.నారాయణ రెడ్డి గీతాల పై పరిశోధన చేసి సినారె గీతాలు లయాత్మకత అంశం పై డాక్టరేట్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి అందుకున్న గొప్ప వ్యక్తి ఎంకె.రాము అని ప్రశంసించారు.

డాక్టర్ ఎంకె.రామును సత్కరిస్తున్న జస్టిస్ చంద్రకుమార్, మాజీ కేంద్ర మంత్రి సముద్రాలవేణుగోపాలచారి, హనుమంతప్ప తదితరులు

ఆధునిక పద్ధతులలో ప్రాథమిక స్థాయిలో విద్యనందిస్తే గొప్పగా రాణిస్తారు

చిక్కడపల్లి, మార్చి 12 ప్రభాతవార్త: ఆధునిక విద్యా పద్ధతులలో భాగంగా విద్యను ప్రాథమిక విభాగం నుంచి విద్యార్థులకు అందిస్తే వారికి ఎంతో గొప్పగా రాణిస్తారని విద్యారత్న, తెలంగాణ హరిత హారం బ్రాండ్ అంబాసిడర్ లోటస్ ల్యాప్ చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ చైర్మన్ పేరి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం లోటస్ లాప్ స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి, పేరి నాగేశ్వరరావు, పేరి విజయలక్ష్మి హాజరై జ్యోతిని వెలిగించి ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీలలో విజేతలకు సర్టిఫికేట్స్, బహుమతులను కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, పేరి నాగేశ్వరరావు, లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ శతాబ్ది పూర్వ అధ్యక్షురాలు పేరి విజయలక్ష్మి శ్రీమతి పేరి .విజయలక్షి ్మ అందించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక విద్య నుండి ఆధునికమైనటువంటి పద్ధతులలో అతి తక్కువ ఫీజు తోటి లోటస్ ల్యాప్ స్కూల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులందరికీ నాణ్యమైనటువంటి విద్యను అందిస్తుండడం విశేషమన్నారు. పేరి నాగేశ్వరరావు మాట్లాడుతూ నాణ్యమైన విద్య అందించడంలో లోటస్ ల్యాబ్స్ ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

జ్యోతిని వెలిగిస్తున్న విద్యారత్న తెలంగాణ హరితహారం బ్రాండ్ అంబాసిడర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, పేరి నాగేశ్వరరావు, పేరి విజయలక్ష్మి

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి : సైకాలజిస్ట్ జ్యోతి రాజా

సికింద్రాబాద్, మార్చి 12 ప్రభాతవార్త:

అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయగలను అనే ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే తప్పకుండా మంచి మార్కులతో ప్రతి ఒక్కరు పాస్ అవుతారని ప్రముఖ సైకాలజిస్ట్ పి.జ్యోతిరాజా అన్నారు. బుధవారం బన్సిలాల్ పేట్‌లోని చాచా నెహ్రూ నగర్ కమ్యూనిటీ హాల్లో రెయిన్‌బో ఫౌండేషన్ ఇండియా, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రెయిన్ బో కమ్యూనిటీ కేర్, లెర్నింగ్ సెంటర్, ఆశ్రిత, బ్లూ ఫౌండేషన్, భవిత ఫౌండేషన్, పీపుల్స్ హెల్పింగ్ చిల్డ్రన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 120 మంది పదో తరగతి విద్యార్థులకు భయం వీడితే జయం మనదే ఉచిత అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు పరీక్షలంటే భయం ఎందుకు ?, మానసిక ఒత్తిడిని ఎలా జయించాలి, చదివింది మరచిపోకుండా ఎలా గుర్తు పెట్టుకోవాలి అనే టెక్నిక్స్ వివరించారు. పరీక్షలను ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై విద్యార్థులకు పలు మెళుకువలను చెప్పారు. మనసులో ఉన్న భయాన్ని తొలగించి, ప్రశాంత వాతావరణంలో ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలని ఆమె సూచించారు. జీవితంలో ఇంకా చాలా పరీక్షలను ఎదుర్కోవాలని, ఎల్లప్పుడూ పాజిటివ్ గా ఆలోచనలు ఉండాలని ఆమె విద్యార్థులకు ధైర్యం చెప్పారు. పరీక్షలు అయిపోయే వరకు సోషల్ మీడియా, టీవీ, సినిమాలకు దూరంగా ఉండాలని ఆమె అన్నారు. ఈ ప్రత్యేక శిబిరంలో బన్సిలాల్ పేట్, బోయిగూడ, ఆదయ్య స్మారక ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల కోసం చక్కటి టెక్నిక్‌లను చెప్పిన సైకాలజిస్ట్ పి. జ్యోతి రాజాను బన్సీలాల్ పేట్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. స్వప్నమాల, ఆదయ్య స్మారక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే. నారాయణరెడ్డిలు సన్మానించి ధన్యవాదములు తెలిపారు.నాలుగు స్వచ్ఛంద సంస్థల తరఫున 120 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, స్కేల్, స్నాక్స్‌లను, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఈ. చంద్రశేఖర్ తన వ్యక్తిగతంగా 120 మందికి పెన్నులను అందజేసి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ శిబిరంలో మాజీ ఎయిర్ ఫోర్స్ ఉద్యోగి రాజా నరసింహారావు, దూదిబావి పాఠశాల హెచ్ఎం మల్లికార్జున్ రెడ్డి, రెయిన్ బో ఫౌండేషన్ ప్రోగ్రాం డైరెక్టర్ ఎం. శ్రీలత, సిటీ డెస్క్ మేనేజర్ వి. క్రాంతి కిరణ్, జర్నలిస్టులు చంద్రశేఖర్, బత్తుల నర్సింగ్ రావు, బ్లూ ఫౌండేషన్ డైరెక్టర్ క్రాంతి కిషోర్, ఆశ్రిత సంస్థ ప్రోగ్రాం మేనేజర్ పర్వతాలు, భవిత ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ కబీర్, పీపుల్ హెల్పింగ్ చిల్డ్రన్ డైరెక్టర్ సంతోష్, రెయిన్ బో పర్సన్ ఇన్చార్జి సుజాత, సిబీసి కోఆర్డినేటర్ సంధ్యారాణి, టీచర్ వెంకటలక్ష్మి, బన్సీలాల్ పెట్, బోయిగూడ, ఆదయ్య మెమోరియల్ స్కూల్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నా భర్త మృతి వెనుక ఉన్న ముగ్గురిని గుర్తించండి

-ప్రభుత్వానికి బాధిత మహిళ శ్రీలత విజ్ఞప్తి

హైదరాబాద్ ,మార్చి 12,ప్రభాతవార్త:

నా భర్త మృతి వెనుక ఉన్న ముసుగు దొంగలను గుర్తించి తనకు న్యాయం చేయాలని బాధిత మహిళ శ్రీలత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కుటుంబ కలహాలతోనే తన భర్త బాలరాజును హత్య చేశారన్న అనుమానాలను వ్యక్తం చేశారు. తన మామకు చెందిన ఎకరం మూడు గంటల భూమిని తమ ఆడబిడ్డల పేర్లపై బదిలీ చేయడంతో వివాదం తలెత్తినట్లు చెప్పారు. తన భర్తకు తెలియకుండా జరిగిన ఈ విషయంపై ముగ్గురు ఆడబిడ్డలను వారి భర్తలను నిలదీయడంతో ఆగ్రహానికి గురైన వారు దాడి చేసి హత్య చేసి ఉంటారని తాము ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని వాపోయారు. విద్యుత్ షాక్ తోనే తన భర్త మరణించాడని చెబుతున్న పోలీసులు తాము అనుమానాలు వ్యక్తం చేస్తున్న వ్యక్తులను కనీసం విచారించలేదని ఆరోపించారు. అలాగే ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తే తాము పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేసిన అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్నారు. మరణం వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని విద్యుత్ షాక్ తగిలేటట్లు చేసి అనంతరం తన భర్తను సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న మరొక వెంచర్లో దాడి చేశారని ఫోన్లో తనకు సమాచారం ఇచ్చారని తెలిపింది. వాంగ్మూలం తీసుకున్న సమయంలో కూడా ముగ్గురు ముసుగు దొంగలు తనపై దాడి చేశారని చెప్పినా పోలీసులు విచారణ జరపలేదని ఆరోపించారు. రెండు సంవత్సరాలుగా తనకు న్యాయం చేయాలని ఉన్నతాధికారుల చుట్టూ తిరుగు తున్న ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని విలపించింది. మహిళలకు న్యాయం చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పరిస్థితిపై దృష్టి సారించి దాడి చేసి భర్త మృతికి కారణమైన ఆ ముగ్గురు ముసుగులను శిక్షించడంతోపాటు తనకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేసింది.

ఘనంగా వెల్‌నెస్ సెంటర్ వార్షికోత్సవం

వార్షికోత్సవంలో మహిళలు

అల్వాల్, మార్చి 12 ప్రభాతవార్త: అల్వాల్ రాజీవ్ వీకర్ సెక్షన్‌లోని వెల్‌నెస్ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. సెంటర్ నిర్వాహకురాలు జ్యోతి గోడ్ ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవానికి పెద్ద సంఖ్యలో మహిళా సంఘాలకు ప్రతినిధులు హాజరయ్యారు. ఉత్సవానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ పిఓ మదన్‌మోహన్ విచ్చేశారు. వెల్‌నెస్ సెంటర్ ద్వారా అరోగ్య సమస్యలు నుంచి ప్రజలు విముక్తి చెందవచ్చని తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా మహిళలు ఆట పాటలుతో గడిపారు.

పలువురిని కలిసిన మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ

అత్తాపూర్ మార్చి12,ప్రభాతవార్త : రాజేంద్రనగర్ సర్కిల్ లో జరుపుకునే జయంతి కార్యక్రమాలకు అన్నివిధాలుగా సహకారం అందిస్తామని గోకరి అర్జున్ గౌడ్ , చిన్నపిల్లల వైద్యానిపుణులు "ఎస్. అమరేందర్,యువ నాయకుడు బొలుమొల్ల అజయ్‌లు పేర్కొనట్లు కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం పేర్కొన్నారు.బుధవారం నూతనంగా ఏర్పడ్డ రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో పలువురిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి నూతన కమిటీని పరిచయం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాప అధ్యక్షులు పోయిల జీవన్ దాస్,ఎమ్.ఆర్.పి.ఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ ,ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగలారం శ్రీనివాస్,మాజీ అధ్యక్షులు శ్రీ పంబాల రాజు, టి.ఆర్. శ్రీరాములు,శ్రీ పచ్చ నర్సింగ్ రావు,గొడుగు సంజీవ,ఎడ్లకాడి చంద్రశేఖర్,బర్ల సుమన్,కవ్వగూడెం గౌతమ్, ఉన్నారు.

అకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

అత్తాపూర్ మార్చి12 ,ప్రభాతవార్త :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మానవ సేవే మాధవ సేవా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సేవా భారతీ వైదేవి కిషోరి వికాస్ కేంద్రంకి చెందిన 11 నుండి 16 సంవత్సరాల వయసున్న విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి తమ ప్రతిభనుచాటారు. కార్యక్రమంలో కొంపల్లి జగదీశ్ విద్యార్థినుల ప్రోత్సాహం కోసం టిఫిన్ బాక్స్ లు అందజేశారు. ఈ సందర్భంగా కొంపల్లి జగదీష్ మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాలు యువతిలో నూతన ఉత్సాహాన్ని కలిగిస్తాయి. విద్యతో పాటు సాంస్కృతిక అభివృద్ధికి కూడా సముచితమైన ప్రోత్సాహం లభించాలి. బాలికలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు మేము అండగా ఉంటాం" అని అన్నారు. సంస్థ చైర్మన్ ఏర్వ కుమారస్వామి కేంద్రాన్ని సందర్శించి, ప్రతిభ చూపిన విద్యార్థినులను స్వయంగా బహుమతులతో గౌరవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సాంస్కృతిక మరియు విద్యా కార్యక్రమాల్లో బాలికల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం. ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో సహాయపడతాయి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పర్యవేక్షక స్వప్న, నిర్వాహక రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానలను సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్

సైదాబాద్, మార్చి 12 ప్రభాతవార్త:

రోగులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

బస్తీ దవఖానలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని క్రాంతి నగర్‌లో ఉన్న బస్తీ దవఖానను బుధవారం పరిశీలించారు. రోగులకు అందుతున్న సౌకర్యాలను, బస్తీ దవఖానలోని మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

చిక్కుముడిగా 'బంగారు' దొంగలు

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి:

తాండూరు పోలీసులకు సవాలువిసిరిన బంగారందొంగల కేసు చిక్కుముడి వీడటంలేదు. సరిగ్గా నెలరోజుల క్రితం ఒకేరోజు 40తులాల బంగారం, ఐదు లక్షలరూపాయల నగదు దోచుకున్న సంఘటన నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నారు. ఇందులో ఒకకేసు పట్టపగలే జరగడం విశేషం. జనావాసానికి దూరంగా ఉన్న గ్రీన్‌సిటీలో విలేకరి ఇంట్లో జరిగిన దొంగతనం కేసు నిందితుడిని సిసిఫుటేజీల ఆధారంగా గుర్తించారు. జడ్చర్ల, తాండూరు, షాద్ నగర్ ప్రాంతాలలో ఈవ్యక్తి చోరీకి పాల్పడినట్లు భావిస్తున్నారు. హైదరాబాద్, మహబూబ్‌నగర్, తాండూరు పోలీసులు ఈదొంగకోసం వేటాడుతున్నారు. అయితే సాయిపూర్ దొంగతనంకేసు మాత్రం మిస్టరీగా మారింది. జనావాసాల మధ్య ఉన్న వెంకటరెడ్డి నివాసంలో రాత్రిపూట భారీదొంగతనంజరిగింది. అదే ప్రాంతంలో ఉన్న ఆలయంలో మైక్‌ల చప్పుడు కారణంగా దొంగతనం గురించి ఇరుగుపొరుగువారు పసిగట్టలేకపోయారు. ఈకేసు పురోగతిసాధించినట్లే అని పించినా చివరకు దొంగనుగుర్తించడంలో మల్లగుల్లాలుపడుతున్నారు. వెంకట్ రెడ్డికి అనుచరుడైన ఒవ్యక్తిని పోలీసులు విచారించారు. సిసిఫుటేజీలో క్లియర్‌గా కనిపించనందున అనుమానితుడుగా భావించి సిసిఎస్‌కు తరలించారు. ఫోన్ కాల్స్ పైకూడా నిఘాపెట్టారు. కానీ నిజాలు రాబట్టలేకపోయారు. ముగ్గురు వ్యక్తులపై అనుమానం ఉన్నట్లు బాధితుడు వెంకట్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, వారివ్యవహారంపై పెద్దగా అనుమానంరాకపోవడంతో పోలీసులు దీనిపై మరింత లోతైనదర్యాప్తు చేస్తున్నారు. దొంగతనంజరిగిన పరిసరా లలో కారంపొడి చల్లినట్లు గుర్తించారు. ఇలాంటి సంఘటనలు నిజామాబాద్, కరీంనగర్‌లో జరిగాయి. పోలీసులజాగిలాలు గుర్తించకుండా ఈవిధమైన దొంగ తనాలు చేస్తారని అంటుంటారు. మరోవైపు బాధితులు తరచూ పోలీసుస్టేషన్ చుట్టూతిరుగుతూ తమకు న్యాయంకావాలని కోరుతున్నారు. దొంగతనం దర్యాప్తులో పోలీసులకు సంపూర్ణసహకారం లభించడంలేదని తెలుస్తున్నది. అను మానితులను పోలీసులు విచారించే అధికారం ఉన్నా కొంతమంది ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం.

వైన్‌షాపులో అర్ధరాత్రి చోరీ

**

మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన ధ్యేయం

- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి

కోలన్ హన్మంత్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

నిజాంపేట్, మార్చి 12, ప్రభాతవార్త

మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన ధ్యేయమని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ పరిధిలోని 4వ డివిజన్ వాసులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని కలిసి డివిజన్ లో నెలకొని ఉన్న మౌలిక సదుపాయాల సమస్యపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ వారి ఇబ్బందుల గురించి పై అధికారులతో మాట్లాడి అతి త్వరలో చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ అధ్యక్షులు సురేందర్ కుమార్, 1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజి రెడ్డి, 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మరావు, ప్రశాంత్ రెడ్డి, షఫీ, శివ కుమార్, మల్లేష్, మొహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలుగా బానుక నర్మద ప్రమాణస్వీకారం

ఊరేగింపుగా కంటోన్మెంట్ బోర్డుకు వస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, బోర్డు సభ్యురాలు బానుకా నర్మద తదితరులు

కంటోన్మెంట్, మార్చి 12 ప్రభాతవార్తః

కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలుగా బుధవారం పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఓపెన్ టాప్ జీపుపై ఎంపీ ఈటల రాజేందర్ నామినేటెడ్ మెంబర్ భానుక నర్మదా మల్లికార్జున్ మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ వంశ తిలక్ అధికార ప్రతినిధి బిఎన్ శ్రీనివాస్ నాయకులు భానుక మల్లికార్జున్ బాణాల శ్రీనివాస్ రెడ్డిలతోపాటు నియోజకవర్గంలోని 8 వార్డుల అధ్యక్ష కార్యదర్శులు మోండ డివిజన్‌లకు చెందిన బిజెపి అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు అభిమానులు భారీ ఊరేగింపుతో కంటోన్మెంట్ బోర్డ్‌కు తరలివచ్చి నామినేట్ మెంబర్ భానుక నర్మదా మల్లికార్జున్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా నర్మద మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డ్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి బోర్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్, మార్చి 12 ప్రభాతవార్తః

మోండా డివిజన్ బండిమెట్‌లో గల షిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవ పూజలలో మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్. పాల్గొన్నారు. ఆలయం నిర్మించి 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలకు తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. పూజల అనంతరం ఆలయ నిర్వహకులు తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానించారు. ఈ పూజా కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు నాగులు, మహేందర్, ఆలయ కమిటీ సభ్యులు వెంకట్ రావు, నంద గోపాల్, శంకర్, జనార్దన్, హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

-పాల్గొన్న ఎమ్మెల్యే, ఎసిపి

పూజా కార్యక్రమంలో పాల్గొన్న తలసాని శ్రీనివాస్ యాదవ్, ఏసీపీ జయపాల్‌రెడ్డి, సీఐ అనుదీప్ తదితరులు

సికింద్రాబాద్, మార్చి 12 ప్రభాతవార్తః

పద్మారావునగర్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజలలో మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. మంగళవారం ఆలయంలో చోరీ జరిగిన నేపథ్యంలో బుధవారం వేద పండితుల సూచనల మేరకు శాస్త్రోక్తంగా ఆలయ సంప్రోక్షణ, అమ్మవారికి అభిషేకం, పంచ హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలలో తలసాని శ్రీనివాస్ యాదవ్ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఈ పూజలలో చిలకలగూడ డివిజన్ ఏసీపీ జైపాల్ రెడ్డి, చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ అనుదీప్, డీఐ రమేష్ గౌడ్, పద్మావునగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, రాజు, ఆలయ నిర్వహకులు సాయిరాం చారి, హరి చారి, నాయకులు ఏసూరి మహేష్, ప్రేమ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, రమణ, మహేందర్ గౌడ్, కుమార్ యాదవ్, ముక్కా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మత అహంకార శక్తుల తాట తీస్తాం: ఈటెల రాజేందర్

కుత్బుల్లాపూర్, మార్చి 12 ప్రభాతవార్త

మత సామరస్యంపేరిట హిందూ దేవాలయాలపై దాడులకు పాల్పడుతున్న సంఘ వ్యతిరేక శక్తుల భరతం పట్టడంతోపాటు ధర్మపరిరక్షణ కోసం త్యాగాలకు వెనుకాడబోమని మల్కాజ్‌గిరి లోక్‌సభ సభ్యులు ఈటెల రాజేందర్ హెచ్చరించారు. జీడిమెట్ల గాంధీనగర్‌లో శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంపై దాడీ,చోరీ సంఘటనకు స్పందించిన ఈటెల మంగళవారంరాత్రి సందర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా హిందూధర్మసంఘాలు, భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ దొంగలు, సైకోలు, షాడిస్టుల పేరుతో మతోన్మాదులు హిందూ దేవాలయాలపై ఉద్దేశపూర్వక దాడులు నిర్వహిస్తున్నారని దీనిపై ప్రభుత్వం, పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని అరికట్టాలని డిమాండ్‌చేశారు. అలా చేపట్టకపోతే సంపూర్ణబాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని హెచ్చరించారు. ముత్యాలమ్మ దేవాలయంపై దాడులను సనాతన ధర్మంపై జరుగుతున్న దాడులుగా భావిస్తూ వెంటనే నియంత్రించాలని అన్నారు. హిందూ దేవాలయలపై దాడుగుజరుగుతుండగా హిందువునే కొడుతున్నారని దీనినితీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో దాడికి పాల్పడిన హామీద్, ఖాజాలు చేసిన మత పరమైన దాడులను ఎంతమాత్రం సహించబోమని హెచ్చరించారు. హిందువుల మనోభావాలకు,ధర్మానికి, సహనానికి, ఓపికకు సంబందించిన విషయంగా గుర్తించి ప్రభుత్వం తగుచర్యలు చేపట్టాలని సూచించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా దాడులు ఉన్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ధర్మంపై దాడులను నిరోధించేందుకు యావత్ హిందూ సమాజం ఒక్కటైతే దుర్మార్గుల కట్టడి ఎంతోదూరంలోలేదని హెచ్చరించారు. దేవాలయపై దాడులు పోలీసులకు సంబందంలేదని దానిని నిలువరించేందుకు మాత్రమే ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈటెల రాజేందర్ సూచించారు. కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ ఒబిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి నందనం దివాకర్, మేడ్చెల్ మల్కాజ్‌గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ జె.కె.శేఖర్‌యాదవ్, గరిశె శేఖర్ ముదిరాజ్, రంగా శ్రీనివాస్‌గౌడ్, చింతల్ డివిజన్ కొట్టే రాజా సదానంద్‌లతోపాటు భారీఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని హిందూసమాజ నినాదాలు చేసారు.

బుధల అమర్ బాబుకి గౌరవ డాక్టరేట్..



కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసిన బుధల అమర్ బాబు

నిజాంపేట్, మార్చి 12, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ రంగారెడ్డి నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుధల అమర్ బాబుకి గౌరవ డాక్టరేట్‌తో పాటు డా.బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించిన సందర్భంగా బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హన్మంత్‌రెడ్డి అమర్ బాబును శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియాజేసారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా దళిత సంఘం అధ్యక్షులు డాక్టర్ అవిజె జేమ్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ జంగిర్ హుస్సేన్, అంజన్న, ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బిజెపిని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి : భరత్ గౌడ్

అడ్డగుట్ట బిజెపి కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్, కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, డివిన్ అధ్యక్షురాలు గాజుల సౌందర్య తదితరులు

అడ్డగుట్ట,మార్చి 12 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లో బిజెపిని మరింత పటిష్టం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని సికింద్రాబాద్ మహాంకాలి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం అడ్డగుట్టలో నిర్వహించిన బిజెపి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్రంలో బిజెపి చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షురాలు, గాజుల సౌందర్య, నాయకులు జి.హంసరాజ్, శ్యామ్ సుందర్, వీరేశం, సాయన్న, గెల్లు ఉదయ్ యాదవ్, శివాజీ, రాజేశ్, లక్ష్మణ్, వెంకట్ స్వామి, బాబు, శ్రీధర్, చింటూ, రాములమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

మహిళలకు బహుమతులు ప్రధానం చేస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,మార్చి 12 ప్రభాతవార్త: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ మహిళలకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. విజేతలకు మరింత ప్రోత్సహించేందుకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, సీనియర్ కాంగ్రెస్ నేతలు చిర్రబోయిన సంతోష్ యాదవ్, రంగ రవిందర్ గుప్త, బల్వంత్ రెడ్డి, నాగినేని నరిత, చిర్రబోయిన వైష్ణవి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక చిత్ర వైభవం పుస్తకం చరిత్రలో నిలిచిపోతుంది ప్రముఖ సినీనటి ప్రభ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖ సినీనటి ప్రభ

ముషీరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త: రచయిత వైట్ల కిషోర్ కుమార్ రచించిన చారిత్రక చిత్ర వైభవం పుస్తకం చరిత్రలో నిలిచిపోతుందని ప్రముఖ సినీ నటి ప్రభ అన్నారు. రవీంద్రభారతి లో జరిగిన చారిత్రక చిత్ర వైభవం పుస్తకావిష్కరణ కార్యక్రమంకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషోర్ కుమార్ చారిత్రక చిత్రాల లోని సన్నివేశాలను పుస్తక రూపంలో ఎంతో అద్భుతంగా తీసుకువచ్చారని కొనియాడారు. అనంతరం సినీ విజ్ఞాన విశారథ ఎస్.వి.రామారావు, మాణికేశ్వరి దంపతులకు ఈ పుస్తకాన్ని అంకితమిచ్చారు. సాంస్కృతిక బంధు డాక్టర్ ఆక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ అధ్యక్షులు సారిపల్లి కొండలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, ప్రముఖ సినీ రచయిత బుర్రా సాయిమాధవ్, సినీ నటులు సుబ్బరాయశర్మ, యువకళా వాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత మనందరిపై ఉంది

బాలింతలకు మిల్క్ బ్రెడ్లు పంపిణీ చేస్తున్న అక్షిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సన్నీ రాపాక

చార్మినార్,మార్చి 12 ప్రభాతవార్త :

పేద ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అక్షిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సన్నీ రాపాక అన్నారు. పాతబస్తీ పెట్లాబూర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలోని బాలింతలకు అక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిల్క్ బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షిత ఫౌండేషన్ ద్వారా పలు కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. బీద ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెట్లాబూర్జు ఆసుపత్రి హెల్త్ సూపర్ వైజర్ డి.వినోదా భాయి,సునీల్ కుమార్,రాజేష్,తానాజీ,వాసవి,లత,అనూష పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులు అరెస్ట్

గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులు అరెస్ట్ చిత్రం

మైలార్‌దేవ్‌పల్లి,మార్చి 12 ప్రభాతవార్త :

మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీగూడ ఆర్‌జికె ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండ గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి 300 గ్రాముల గంజాయితో పాటు రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం... బండ్లగూడకు చెందిన సయ్యద్ అర్షాద్ (25), లక్ష్మీగూడ చెందిన మహ్మద్ ఖాజా సోహైల్ (25), రాంనగర్‌కు చెందిన మహ్మద్ సల్మాన్ (19).మహ్మద్ అమీర్ (19)లు కలిసి గుట్టు చప్పుడు కాకుండ లక్ష్మీగూడ ఆర్‌జికె ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని నలుగురు యువకులను అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి 300 గ్రాముల గంజాయితో పాటు రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికై ఎన్‌సీడీ స్క్రీనింగ్ డ్రైవ్

-ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి

ఎన్‌సీడీ స్క్రీనింగ్ డ్రైవ్‌ను పర్యవేక్షిస్తున్న డాక్టర్ మనోజ్‌రెడ్డి

ముషీరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త: ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఎన్‌సీడీ స్క్రీనింగ్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ముషీరాబాద్, భోలక్‌పూర్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ముషీరాబాద్ యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ స్క్రీనింగ్ డ్రైవ్‌ను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక మరణాలకు కారణం గుండె జబ్బులు, స్ట్రోక్, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు మరియు మధుమేహం వంటి నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ) అని తెలిపారు. ఈ ఎన్‌సీడీలకు ఆధారం పొగాకు, హానికరమైన మద్యం వాడకం, అనారోగ్యకరమైన ఆహారం, తగినంత శారీరక శ్రమ లేకపోవటం, అధిక బరువు, ఉబకాయం, బీపీ, మధుమేహం, కొలెస్ట్రాల్ అన్నారు. ఈ వ్యాధులను అధిగమించాలంటే వీటిపై అవగాహన ఉండాలని, ఈ వ్యాధులు అంటు వ్యాధులు కావని, వీటిని జీవన శైలి జబ్బులు అని అంటారని, ఆధునిక ప్రపంచం మోసుకొచ్చిన మార్పులే ఈ జబ్బులకు మూలమని అన్నారు. 30 ఏళ్ల వయసు వారిలో కూడా నేడు రక్తపోటు, మధుమేహం వంటి జబ్బులు సర్వసాధారణం అయ్యాయని, అందుకే 30 ఏళ్లు పైబడిన వారందరికీ ఎన్‌సీడీ స్క్రీనింగ్ డ్రైవ్ ద్వారా పరీక్షలు నిర్వహించటం జరగుతోందని తెలిపారు. ఆశాలు, ఏఎన్ఎమ్‌లు ఇంటింటికీ తిరిగి ఎన్‌సీడీ పరీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రజలకు కూడా వీటిపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మలత, ఆశాలు లక్ష్మి, కృష్ణవేణి పాల్గొన్నారు.

థాయ్ లాండ్ విద్యాసంస్థలో విజెఐఎం పరస్పర సహకార ఒప్పందం..

నిజాంపేట్, మార్చి 12, ప్రభాతవార్త

థాయిలాండ్ దేశానికి చెందిన విద్యాసంస్థ ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ పరస్పర సహకార ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఇరు కళాశాలలకు చెందిన విద్యార్థులకు నూతన ఆవిష్కరణలు, బోధనాపద్ధతులను తెలుసుకునే అవకాశముందని కళాశాల వర్గాలు తెలిపాయి. డైరెక్టర్ విజేఐఎం డా. భరత్ భూషణ్సింగ్, డా.రవినాథ్, ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సభ్యులు డా. నితిన్ కె. త్రిపాఠి, ఎం.రణధీర్‌రెడ్డి మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. అనంతరం లెటర్ ఆఫ్ అగ్రిమెంట్స్ పై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా భరత్ భూషణ్ సింగ్ మాట్లాడుతూ ఈ అవకాశం ద్వారా విద్యార్థులు కొత్త విషయాలు తెలుసుకొని తమలోని ప్రతిభను మెరుగుపచుకునే అవకాశముందని తెలిపారు. ప్రపంచ దేశాలకు చెందిన విద్యావేత్తలు, వ్యాపారవేత్తలను కలవడం, అక్కడ అభివృద్ధి పథకాలు, వాటి నిర్వహణపై అధ్యయనం చేసే అవకాశముందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకులు, విద్యార్థులు రెండు దేశాలకు చెందిన విద్యాబోధన మరెన్నో విషయాలు తెలుసుకునే అవకాశం ఉందన్నారు.

ఒప్పందం కుదుర్చుకున్న ఇరు కళాశాలలు

ఈ ప్రోగ్రాం విద్యార్థుల అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. రెండు వారాల పాటు నిర్వహించిన ఈ ప్రోగ్రాంలో బిజెఐఎంకు చెందిన 238 మంది విద్యార్థులు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ లుగా కళాశాల అధ్యాపకులు డా.రవినాథ్, డా. నిహారిక, డా. హరిప్రియ, డా.పద్మజ, డా. అమర్నాథ్ రెడ్డి, డా.శ్రీనివాసరావులు వ్యవహరించారు. విజెఐఎంకి చెందిన డా. రాకేష్ పాత్ర తెలుపుతూ ఇటువంటి ప్రోగ్రాంలు విద్యార్థులకు అంతర్జాతీయ విద్యాభోధనా పద్ధతులు తెలుసుకునే అవకాశముందని అన్నారు.

నీరాకేఫ్‌ను కల్లుగీత ఫెడరేషన్‌కి బదిలీ చేయటం హర్షనీయం

-కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఛైర్మన్ బాలగోని బాలరాజుగౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఛైర్మన్ బాలగోని బాలరాజుగౌడ్

ముషీరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త: టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరాకేఫ్‌ను బీసీ సంక్షేమ శాఖలోని కల్లుగీత ఫెడరేషన్‌కు బదిలీ చేయడం హర్షనీయమని తెలంగాణ గౌడ కల్లుగీత ఫెడరేషన్‌కు బదిలీ చేయడం హర్షనీయమని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఛైర్మన్ బాలగోని బాలరాజుగౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ ఛైర్మన్ ఎలికట్టె విజయకుమార్‌గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు ఎం.వి.రమణలు అన్నారు. బుధవారం సాయంత్రం చిక్కడపల్లిలోని సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నీరాకేఫ్ పూర్తి ఆస్థులను టూరిజం శాఖ నుండి కల్లుగీత కార్పోరేషన్‌కు బదలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ల చొరవతో టూరిజం శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావుతో పలుమార్లు జరిపిన చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకోవటం అభినందనీయమని అన్నారు. నీరాకేఫ్ భవనం, దాని పరిధిలో ఉన్న ఆస్తులను కల్లుగీత ఫెడరేషన్‌కు బదిలీచేస్తూ ఐదు శాఖల మంత్రులు ఒప్పందంపై సంతకాలు చేయడం కూడా జరిగిందని తెలిపారు. కల్లుగీక కార్మికులకు అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, బొమ్మ మహేష్ కుమార్‌లకు వారు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబాల నారాయణగౌడ్, గడ్డమీది విజయ్ కుమార్‌గౌడ్, బాలగోని వెంకటేష్‌గౌడ్, పోతగాని అయిలన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్‌లు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయి

బోరబండ సైట్ 1లో రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు సహరేణి ఏర్పాటు చేసిన కార్పోరేటర్ బాబా ఫసియుద్దీన్.

యూసుఫ్‌గూడ, మార్చి 12, ప్రభాతవార్త

బోరబండ ఎన్ఆర్ఆర్‌పురం సైట్ 1లోని ముస్లిం సోదరులకు రంజాన్ మాసం సందర్భంగా గ్రేటర్ మాజీ ఉపమేయర్, బోరబండ కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం సహరేణి ఏర్పాటు చేశారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలను పురస్కరించుకుని వారికి మనతో అయినంత వరకు సేవ చేయాలన్నా తలంపుతో రంజాన్ రోజు ప్రారంభం నుండి చివరి రోజు వరకు గత 10 సంవత్సరాలుగా ప్రతి రోజు ముస్లిం సోదరులకు సహరి భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని బోరబండ కార్పోరేటర్ బాబా ఫసియుద్దీన్ పేర్కొన్నారు.ఉపవాస దీక్ష 11వ రోజు సందర్భంగా బుధవారం తెల్లవారు జామున ముస్లిం సోదరులతో కలిసి బాబా ఫసియుద్దీన్ సహేరి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా నిర్వహిస్తున్న సహరి కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా హిందు ముస్లింలు కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. హిందు సోదరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ముస్లిం సోదరులకు ప్రేమ ఆప్యాయలతో భోజనాలు వడ్డిస్తారని ఇది మతసామర్యానికి ప్రతీకలుగా నిలుస్తుందని పేర్కొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ జలమండలి అధికారులకు వినతి

వెంగళరావు నగర్‌లో మంచి నీటి సమస్య పరిష్కరించాలంటూ మానేజర్ సూర్యప్రకాష్‌కు వినతి పత్రం అందజేస్తున్న కన్‌జ్యూమర్ రైట్స్ ప్రొటక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి, డాక్టర్ పి.వి. రవిశేఖర్‌రెడ్డి.

యూసుఫ్‌గూడ, మార్చి 12, ప్రభాతవార్త :

గతంలో ఎన్నడు లేని విధంగా నెలరోజులుగా భూగర్భజలాలు అడుగంటి పోయి చుక్క నీరు లేని పరిస్థితి ఏర్పడిందని నీటి అద్దడి తీవ్రత తలెత్తడంతో వెంగళరావు నగర్ కాలనీలో సమస్యను పరిష్కరించాలంటూ జలమండలి మానేజర్‌ను వేడుకున్నారు. బుధవారం కన్‌జ్యూమర్ రైట్స్ ప్రొటక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి. రవిశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ పెద్దలతో కలిసి మానేజర్ సూర్యప్రకాష్‌ను కలిసి సమస్యను వివరించి వినతీ పత్రం సమర్పించారు. కాలనీలో రోజు విడిచి రోజు వచ్చే తాగునీరు గత నెలరోజులుగా గంటన్నర మాత్రమే సరఫరా చేయడం జరుగుతుందని అది కూడా పూర్తిగా లో ప్రషర్‌తో సరఫరా కావడంతో కాలనీ వాసులతో పాటు బస్తీ వాసులు తీవ్

ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తా: సుధీర్‌రెడ్డి



సమస్యలపై వినతిపత్రం అందిస్తున్న కాలనీవాసులు

హయత్‌నగర్, మార్చి 12 ప్రభాతవార్త: ఇచ్చిన ప్రతిహామీని నెరవేరుస్తానని ఎల్.బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి హయత్‌నగర్ ప్రాంతంలోని వీరన్నగుట్టలో 20.50 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీరోడ్డు, ఓపెన్‌జిమ్ పనులకు సుధీర్‌రెడ్డి బుధవార శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ఆయా వార్డులలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను పూర్తిచేస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అభివృద్ధి పనుల్లో వేగం తగ్గిందన్నారు. అయినప్పటికి సమస్యలను పరిష్కరించి కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, నాయకులు జక్కిడి రఘువీర్‌రెడ్డి, జగదీష్‌యాదవ్, కాలనీ ప్రతినిధులు కంబాలపల్లి నరసింహ యాదవ్, శాగంటి కోటయ్య, మాతంగి రవికుమార్, కెకె. ఎల్‌గౌడ్, సంతోషకుమార్ పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో అభివృద్ధి పనులు ప్రారంభం

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న కార్యనిర్వాహణాధికారి లావణ్య

సైదాబాద్, మార్చి 12 ప్రభాతవార్త: దాతల సహకారంతో కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులను దేవాలయ కార్యనిర్వాహణాధికారి లావణ్య బుధవారం ప్రారంభించారు. వంటశాల ప్రాంగణంలో దాతలు జాలె నర్సింహారెడ్డి ప్రేమలతల సహకారంతో ఏర్పాటు చేసిన గ్రానైట్ ఫ్లోరింగ్‌ను, దాతలు డి.ప్రకాష్‌రెడ్డి, బబ్బూరి ఆనంద్ కుమార్ గౌడ్‌ల సహకారంతో రాజగోపురం ముందు ఏర్పాటు చేసిన గ్రిల్స్‌ను పూజల అనంతరం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలకు వేద పండితులు ఆశీర్వచనం చేసి స్వామి వారి శేష వస్త్రాలు, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి ఎన్.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంలో సిసి కెమెరాలు ప్రారంభం

సి.సి. కెమెరాలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి.

వనస్థలిపురం. మార్చి12.ప్రభాతవార్త. బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ ఫేస్ 1 సంక్షేమ సంఘం భవనం మరియు శ్రీదేవి పోచమ్మ శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ,వనస్థలిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , సబ్ ఇన్స్పెక్టర్ రవి నాయక్ హాజరై ప్రారంభించారు.అనంతరం కానివాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ... కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేసిన గౌరవ కార్పెంటర్ గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది మరియు కాలనీలో రోడ్లు,వీధి దీపాలు మరియు భూగర్భ డ్రైనేజీ మరియు కరెంటు స్తంభాల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కాలనీవాసులు కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పురుషోత్తమ రెడ్డి,దేవి పోచమ్మ ఆలయ చైర్మన్ ప్రదీప్ రెడ్డి, ధనరాజ్, లక్ష్మారెడ్డి, బిక్షపతి, నవీన్, రాములు, రవి, పెంటారెడ్డి, జలంధర్ రెడ్డి, కాశీ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మల్ రెడ్డి రామ్ రెడ్డి

తుర్కయంజాల్ ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త) ఇటీవల ఆకస్మికంగా చనిపోయిన విశాలాంధ్ర దినపత్రిక విలేకరి సూరేపల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను బుధవారం. రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్, టీపిసిసి సభ్యులు కాకుమాను సునీల్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్,నాయకులతో కలిసి తుర్కయంజాల్ జర్నలిస్ట్ కాలనీలో నివాసంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్ రెడ్డి రామ్ రెడ్డి బుధవారం మాట్లాడుతూ మృతికిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. తామ కుటుంబానికి మేము ఉన్నామని వారికి భరోసా కల్పించారు. ఏ అవసరం వచ్చినా తమను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు కుంట గోపాల్ రెడ్డి, కంబాలపల్లి ధన్ రాజ్, మర్రి మహేందర్ రెడ్డి, సామ భీంరెడ్డి, నారని శేఖర్ గౌడ్, బొగ్గు శ్రీను, గుడ్ల అర్జున్, తదితరులు పాల్గొన్నారు

ఉప్పల్‌లో ఐద్వా అవిర్భావ దినోత్సవ వేడుకలు

ఉప్పల్, మార్చి 12 ప్రభాతవార్త : ఉప్పల్‌లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఉప్పల్ ఐద్వా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భగా జరిగిన కార్యక్రమానికి ఐద్వా జల్లా కార్యదర్శి ఎం.వినోద ముఖ్య అతిథిగా పాల్గొని జెండా అవిష్కరించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీ విముక్తి నినాదాలుగా తీసుకుందని తెలిపారు. ఐద్వా ఆధ్వర్యంలో మహిళా సమస్యలపై పోరాటం చేస్తున్నామని తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంపెనీ సెక్రటరీ కోర్స్ పై అవగాహన సదస్సు

నేరేడ్ మెట్ మార్చి 12, ప్రభాతవార్త. మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో కంపెనీ సెక్రటరీ కోర్స్ ద్వారా విద్యార్థులకు లభించే ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు అన్నారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కంపెనీ సెక్రటరీ కోర్సు అవగాహన సదస్సులో ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ నుండి రిసోర్స్ పర్సన్ గా కంపెనీ సెక్రటరీ సి. ఎస్. రాధా కృష్ణ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంపెనీ సెక్రటరీ కోర్సు చేసిన వారికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో, ఆర్థిక సంస్థలు, బ్యాంకులు, వృత్తిపరమైన మధ్యవర్తిత్వంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. స్వయం ఉపాధే కాకుండా కార్పొరేట్ కంపెనీలు, సంస్థలలో ఉద్యోగాలు, లీగల్ కౌన్సిలర్ గా, హ్యూమన్ రిసోర్స్ గా, మేనేజర్ గా, లీగల్ మేనేజర్‌గా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అవగాహన కల్పించారు. కార్యక్రమ సమన్వయ

కర్త వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి శ్రీమతి మల్లిక మాట్లాడుతూ కంపెనీ సెక్రెటరీ కోర్స్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో న్యాయ సలహాదారులుగా, బోధకులుగా పని చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.అడవి రాజు, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా రాజేశ్ కుమార్, డాక్టర్ జి ఎన్ జగన్, బి. వినోద్ బాబు, వెంకట రెడ్డి, అనూష, తిరుమలేశ్ ఇతర అధ్యాపక బృందం, బి.కాం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించకుండా శంకుస్థాపనలు చేయడం సరికాదు : కొప్పుల నర్సింహారెడ్డి

హయత్‌నగర్, మార్చి 12 ప్రభాతవార్త: అభివృద్ధి పనులకు సంబంధించి వినతిపత్రం ఇచ్చినప్పటినుంచి పనులు మంజూరై టెండర్లు వేసి పనులను పూర్తిచేసే వరకు పర్యవేక్షిస్తున్న తనకు సమాచారం ఇవ్వకుండా ప్రోటోకాల్ పాటించకుండా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం సరికాదని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇద్దరం ఉన్నామని ప్రతిపక్షంలోనే ప్రోటోకాల్‌తో పనిలేకుండా నాకు నేనుగా, మీకు మీరుగా కొబ్బరికాయకు కొడదామని ఎమ్మెల్యేని ఉద్దేశ్యించి అన్నారు. ముందుగా కాలనీవాసులకు సమాచారం అందించి అనంతరం ఏఈతో తనకు ఫోన్‌ద్వారా చెప్పడం ఏమిటన్నారు. బుధవారం చేసిన శంకుస్థాపనలకు సంబంధించిన పనులను తాను జోనల్ కమిషనర్‌గారికి విన్నవించి మంజూరు చేయించినట్లు తెలిపారు. అధికారిక కార్యక్రమంలో ఎంపీ కూడా హాజరు కావాల్సి ఉందని మీరు ఎవరికి చెప్పకుండా శంకుస్థాపనలు, ప్రారం

సమావేశంలో పనుల పత్రాలు చూపుతున్న కార్పొరేటర్

భోత్సవాలు చేస్తే తానుకూడా దానినే పాటించాల్సి వస్తుందన్నారు. గతంలో అధికారులను గుప్పిట్లో పెట్టుకుని ఆటలు ఆడారని ప్రస్తుతం ఆ ఆటలు సాగడం లేదని ఐఏఎస్ అధికారి కూడా కాలనీలకు వచ్చి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నారని వివరించారు. ఎమ్మెల్యే ఛీఫ్ పాలిటిక్స్ మానుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు మునగాల హరిష్‌రెడ్డి, నాయకులు యం జాల జగన్, శ్రీధర్‌గౌడ్, కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉప్పల్‌లో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలు

ఉప్పల్, మార్చి 12 ప్రభాతవార్త : ఉప్పల్ మండల పరిధిలో ప్రభుత్వ స్థలాలను కొందరు కబ్జాదారులు రాత్రికి రాత్రే కబ్జా చేసి హద్దురాళ్లు ఏర్పాటు చేస్తున్నారు. అధికారులు ప్రభుత్వ స్థలంలో బోర్డులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటుండగా కొందరు కబ్జాదారులు వాటిని తొలగించి అందులో నిర్మాణాలు చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ మండల పరిధిలోని కల్యాణపురిలోని 789/1లో సుమారు 53.09 ఎకరాల స్థలం ఉంది. ఇందులో ఎన్‌జిఆర్ఐకి 15 ఎకరాలు, రోడ్లకు 5.20, టీచర్స్ కాలనీకి 4 ఎకరాలు, వీకర్ సెక్షన్ కాలనీకి 12.2 ఎకరాలు కేటాయించారు. మరో రెండు ఎకరాల స్థలం కబ్జాకు గురైనట్లు అధికారుల రికార్డులలో పేర్కొంటున్నారు. అయితే ఇందులో చాలా ఏళ్ల క్రితమే ప్రభుత్వ స్థలం పక్కనే ఉన్న పట్టాదారులు ప్రభుత్వ స్థలాన్ని తమదిగా పేర్కొంటూ అందులో విక్రయాలు చేశారు. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో అక్రమంగా నిర్మాణాలు కూడా చేశారు. అయితే వీటిని ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో అందులో చిన్న చిన్న గదులు నిర్మించి అద్దెలకు ఇస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని ప్రజాప్రయోజనాలకు ఉపయోగించే అవకాశం ఉన్నా ప్రజాప్రతినిధులు,అధికారులు ఆదిశగా చర్యలు తీసుకోవడం లేదు. కల్యాణపురిలోని ప్రభుత్వ స్థలాల విషయంపై గతంలో అనేకసార్లు 'వార్త' దినపత్రికలో కథనాలు వచ్చాయి. దీంతో స్పందించిన అధికారులు అప్పట్లో అందు లోని నిర్మాణాలు తొలగించారు.తాజాగా ఉప్పల్ కల్యాణ పురి 789/1లో సుమారు వెయ్యి గజాల స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. కొందరు కిందిస్తాయి సిబ్బందిని మచ్చిక చేసుకుని తప్పుడు పత్రాలతో కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి.

కబ్జా చేశాము..క్రమబద్ధీకరించండి :

ఉప్పల్ కల్యాణపురిలో ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన బోర్డు తొలగించిన గుర్తు తెలియని వ్యక్తులు దృశ్యం

ఉప్పల్ కల్యాణపురిలో సుమారు 5ఎకరాలకు పైగా స్థలంలో కబ్జా చేసి అందులో నిర్మాణాలు చేసినట్లు కొందరు కబ్జాదారులు అధికారులకు స్వయంగా దరఖాస్తులు చేసుకున్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోనెం.58, 59 కింద పలువురు అధికారులకు దరఖాస్తు చేశారు. అయితే రెవెన్యూ అధికారులు వీటిని తిరస్కరించారు. అయితే ఈ స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు నిబంధనలు అడ్డు వస్తున్నాయని పేర్కొంటున్నారు. కబ్జా చేసినట్లు వారే స్వయంగా దృవీకరించినా అధికారులు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు విమర్శలు ఉన్నాయి.

కబ్జాదారులపై క్రిమినల్ కేసులు : తహసీల్దార్ వాణిరెడ్డి

ఉప్పల్ మండల పరిధిలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ వాణిరెడ్డి పేర్కొన్నారు. కల్యాణపురి, నాచారం పరిధిలో కొందరు ప్రభుత్వ స్థలంలో ఉన్న బోర్డులు తొలగించడంతో తిరిగి ఏర్పాటు చేయించామని తెలిపారు. బోర్డులు తొలగించే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

సబితారెడ్డి చొరవతో జిల్లెలగూడలో తాగు నీటి సరఫరా ప్రారంభం

-గ్రామస్తులు, వీకర్ సెక్షన్ కాలనీల ప్రజల హర్షం
-ఎమ్మెల్యేకు, జలమండలి అధికారులకు మాజీ కార్పొరేటర్ కృతజ్ఞతలు

సరూర్‌నగర్, మార్చి 12 ప్రభాతవార్త: మహేశ్వరం శాసనసభ్యురాలు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరవతోనే జిల్లెలగూడ పాత గ్రామం, పలు వీకర్ సెక్షన్ కాలనీలకు రోజు విడిచి రోజు తాగు నీటి సరఫరా ప్రారంభమైందని 41వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన గ్రామ, కాలనీల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రోజు విడిచి రోజు నీటి సరఫరాకు చర్యలు తీసుకున్న సబితారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా నీటి సరఫరాకు సహకరించిన వాటర్ వర్క్స్ జిఎం శ్రీనివాస్‌రెడ్డి, మేనేజర్ ప్రమోద్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లెలగూడ ఓల్డ్ విలేజ్, సాయినగర్, కమలా నెహ్రూనగర్, దాసరి నారాయణరావు కాలనీ, ప్రగతినగర్ తదితర వీకర్ సెక్షన్ కాలనీల్లో వారంలో రెండు సార్లు, మూడు రోజులకు ఒక సారి మంచి నీరు సరఫరా అవుతుండడంతో అవి సరిపోక స్థానిక ప్రజలు తీవ్ర అవస్థలు పడేవారని తెలిపారు. ఈ నేప

సబితా ఇంద్రారెడ్డిని కలిసిన జిల్లెలగూడ మాజీ కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి

థ్యంలో ప్రజల సమస్యలపై స్పందించిన సబితారెడ్డి అందరి కోరిక మేరకు రోజు విడిచి రోజు నీటి సరఫరాకు చర్యలు తీసుకున్నారని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో పాత గ్రామం, కాలనీలకు మంగళ, బుధ వారాల నుండి రోజు విడిచి రోజు మంచి నీటి సరఫరా ప్రారంభమైందని ఆయన వివరించారు. దీంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయనీ వారి తరపున సబితారెడ్డికి అదే విధంగా జల మండలి అధికారులకు రాజేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలు నగదు రహిత లావాదేవీలు అలవాటు చేసుకోవాలి

-ఆర్‌బిఐ అసిస్టెంట్ మేనేజర్ సంద్ర రాయ్

సరూర్‌నగర్, మార్చి 12 ప్రభాతవార్త: సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు నగదు రహిత లావాదేవీలను అలవాటు చేసుకోవాలని ఆర్‌బిఐ అసిస్టెంట్ మేనేజర్ సంద్ర రాయ్ పిలుపునిచ్చారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో బుధవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ గ్రామంలోనున్న బండ్లగూడ ఖాల్సా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సమీపంలో ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఆర్‌బిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిజిటల్ పేమెంట్స్ అవేర్‌నెస్ వీక్ -2025 (నగదు రహిత చెల్లింపుల అవగాహన వారోత్సవాల) సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ అవగాహన కార్యక్రమంలో సంద్రా రాయ్ ప్రజలకు డిజిటల్ లావాదేవీల ఆవశ్యకతను చక్కగా వివరించారు. అదే విధంగా సైబర్ మోసాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ఎలా జాగ్రత్తగా ఉండాలో ఆమె తెలియజేశారు. సమాజంలో రాను రాను నోట్ల వాడకం తగ్గుతుందనీ చైతన్యం పొందిన వారు ఇప్పటికే నగదు రహిత లావాదేవీలకు అలవాటు పడ్డారని ఆమె అన్నారు. అయితే అన్ని వర్గాల ప్రజలు కూడా డిజిటల్ లావాదేవీల వైపు ఆసక్తి చూపాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఆర్‌బిఐ సీనియర్ అసిస్టెంట్ సుశీల్‌కుమార్, హెచ్‌డిసిసిబి డిజిఎం ఫణి శ్రీరాం, మేనేజర్ సుష్మ, అసిస్టెంట్ మేనేజర్ యశ్వంత్,ఎఫ్ఎల్‌సి బి.లక్ష్మీకాంత్,బండ్లగూడ ఖాల్సా సొసైటీ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఇఓ) ఎర్ర జైహింద్ కు మార్,గ్రామస్తులు,మహిళా గ్రూపు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

బాలాపూర్‌లో డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పిస్తున్న ఆర్‌బిఐ అసిస్టెంట్ మేనేజర్ సంద్ర రాయ్

11 కెవి పీడర్లు ప్రారంభం

చిలుకానగర్ సబ్‌స్టేషన్ పరిధిలో కొత్త 11 కెవి పీడర్లను ప్రారంభిస్తున్న ఎన్ఇ పి.బ్రహ్మం తదితరులు

ఉప్పల్, మార్చి 12 ప్రభాతవార్త : వేసవి కాలం దృష్ట్యా చిలుకానగర్ సబ్‌స్టేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు 11 కెవి పీడర్లను బుధవారం హబ్సిగూడ ఆపరేషన్ ఎస్ఇ బ్రహ్మం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చిలుకానగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని బోడుప్పల్, చిలుకానగర్ పరిధిలోని 33/11 కెవి సాయినగర్ సబ్‌స్టేషన్‌లో రెండు కొత్త పీడర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా సుమారు 4 వేల మంది వినియోగదారులకు మేలు జరుగుతుందన్నారు. రూ.4 కోట్ల వ్యయంతో రెండు 8 ఎంవిఎ పవర్ ట్రాన్స్ పార్మర్ల స్థానంలో రెండు 12.5 ఎంవిఎ పవర్ ట్రాన్స్ పార్మర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రూ.4 కోట్ల వ్యయంతో అధనపు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ పార్మర్లతోపాటు, కెపాసిటి పెంచినట్లు తెలిపారు.కార్యక్రమంలో డిఇ టెక్నికల్ సూర్య నారాయణ, ఆపరేషన్ డిఇ సుబ్బారావు, డిఇ, ఎడిఇ రవీందర్, ఎఇ వినయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లె రవికుమార్ గౌడ్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

పల్లె రవికుమార్ గౌడ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సైదాబాద్, మార్చి 12 ప్రభాతవార్త: బిఆర్ఎస్ భవన్ వద్ద జరిగిన ప్రమాదంలో కాలుకు ఫ్రాక్చర్ కావడంతో ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్న తెలంగాణా కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్‌ను బుధవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిలు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో తెలంగాణ ఉద్యమ నేత కాచం సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, జిట్ట రాజశేఖర్‌రెడ్డి, జి.వి.సాగర్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, నాయకులు లోకసాని కొండల్‌రెడ్డి, ఆడాల రమేష్, నాగరాజు, రామకోటి, అర్చన సేనాపతి, కవిత తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్ల పంపిణీ

వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న వున్న నిర్మలగణేష్‌నేత

ఎల్.బి.నగర్, మార్చి 12 ప్రభాతవార్త: శ్రీరామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ వున్న నిర్మలాగణేష్‌నేత ఆధ్వర్యంలో వృద్ధులు, అనాథ విద్యార్థులకు శ్రీరామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ వున్న నిర్మలగణేష్‌నేత, ఎన్ఎస్ యుఐ శివ ఆధ్వర్యంలో బుధవారం వృద్ధులు అనాధల గృహాలలో పండ్లు పంపిణీ చేశారు. సిరి ఓల్డ్‌ఏజ్ హోమ్‌లో చీరలు, దొతులు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసినట్లు నిర్మలగణేష్ తెలిపారు. అదేవిధంగా అనాధ విద్యార్థి గృహంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశావని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ సబ్యులు బండి మధుసూదన్‌రావు, గట్ల రవీంద్ర, శ్రీఖిల్లామైసమ్మ దేవాలయం చైర్మన్ సురేంద్రకుమార్, తలాటి రమేష్‌నేత, జెల్లా జగన్నాథం, పగిళ్ల భూపాల్‌రెడ్డి, లింగస్వామి గౌడ్, బోడ్డుపల్లి మహేందర్, పగడాల శ్రీశైలం, చిలకరాజు సాయి కుమార్, సంగం రమేష్ ,దొర్నాల చంద్రమౌళి, చాకీ సుమన్, ఎల్లన్న, కార్తీక్‌గౌడ్, కిట్టు, నగేష్, సాయి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి : పవన్



జీమ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

ఎల్.బి.నగర్, మార్చి 12 ప్రభాతవార్త: ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ లోని ఆర్టీసీ కాలనీ కమ్యూనిటీ హాల్లో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ ను బుధవారం కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోకాలనీ అసోసియేషన్ సబ్యులు అధ్యక్షుడు పెంట రెడ్డి, యాదగిరి, యోగేంధర్ రెడ్డి, రవీందర్, శంకర్, గోవర్ధన్, లక్ష్మయ్య, కిరణ్ గౌడ్, అంబాల మల్లేష్ గౌడ్, రమేష్ చారి, యూత్ సబ్యులు మనీష్ గౌడ్, నాయకులు మంచి రాజేష్ కుమార్, సుందర్ నారాయణ, తోట మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సోషల్ స్టడీ సర్కిల్‌కు 100 పుస్తకాల వితరణ

పుస్తకాల వితరణ చేస్తున్న దృశ్యం..

కుషాయిగూడ, మార్చ్ 12, ప్రభాతవార్త. ఈసీఐఎల్ సీపీఐ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కెఎల్. మహేంద్ర సోషల్ స్టడీ సర్కిల్ గ్రంధాలయానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ మాజీ విద్యార్థి నాయకుడు, ఉద్యమ నేత స్టాలిన్ 100 సాహిత్య, పోటీ పరీక్షల మెటీరియల్స్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయ మాజీ విద్యార్థి నాయకుడు, ఉద్యమ నేత స్టాలిన్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులు అన్ని అంశాలపై పఠనం చేయాలని అన్నారు.చరిత్ర పుస్తకాలను అధ్యయనం చేయడం ద్వారా వాస్తవిక విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. నేడు చరిత్రను వక్రీకరించే కుట్రలు చేస్తున్నారని, దీనిని సాహిత్యపరులు తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కె ఎల్. మహేంద్ర సోషల్ స్టడీ సర్కిల్ కార్యదర్శి జీ.దామోదర్ రెడ్డి, విఎస్. బోస్,సత్య ప్రసాద్, ధర్మేంద్ర, పోటీ పరీక్షల అభ్యర్థులు సాయి,అరుణ్, ప్రదీప్, నరహరి పాల్గొన్నారు.

నాదర్‌గుల్‌లో మతిస్థిమితం లేని వ్యక్తికి మాతృదేవోభవలో ఆశ్రయం

సరూర్‌నగర్, మార్చి 12 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ పరిసరాల్లో మతి స్థిమితం లేక దీనావస్థలో తిరుగుతున్నా ఓ అభాగ్యుడికి మాతృదేవోభవ అనాధాశ్రమం ఆశ్రయం కల్పించింది. వివరాల్లోకి వెళ్తే.. తన పేరు ప్రశాంత్ అని చెబుతున్న సుమారు 40 సంవత్సరాల వయస్సు ఉన్న ఓ వ్యక్తి ఒంటిపై చొక్కా లేకుండా నాదర్‌గుల్ రోడ్డులో పడుకొని వాహనద